నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం 20 డిసెంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ఎవ్వరినీ విడిచి పెట్టే ప్రసక్తే లేదు

- నా మీద ఈర్షతో నా బిడ్డ మీద అవాస్తవాలు ప్రచారం చేస్తారా
- డగ్స్ సరఫరా చేసిన వారికి.. నా బిడ్డకు ఎటువంటి సంబంధం లేదు
- న్యాయస్థానాల ముందు సమాధానం చెప్పేలా చేస్తాం
- అందరి లెక్కలు తేల్చే సమయం వచ్చింది - నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్.



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) :** హైదరాబాదులో జరిగిన డ్రగ్స్ సంఘటనలో తన బిడ్డ పై వచ్చిన ఆరోపణలు అవాస్తమని నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తన కుమారుడితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. తన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా వాళ్ళ ఫ్రెండ్స్ తో సరదాగా హైదరాబాదు వెళ్లిన మాట వాస్తవమని అక్కడ సర్వీస్ అపార్ట్ మెంట్ లో అందరూ దిగడం జరిగిందన్నారు. అక్కడ ఉన్నటువంటి పరిస్థితుల రీత్యా ఆ ఏరియాలో నోరోటిక్స్ బ్యూరో వారు తనిఖీలు నిర్వహించే సమయంలో వీళ్ళు యువకులు కాబట్టి వాళ్ళని కూడా తీసుకుని వెళ్లి విచారించడం జరిగిందన్నారు. విచారణకు తీసుకుని వెళ్లేటప్పుడు తన కారులోనే అందరూ కలిసి వెళ్లారని దీనిపై కొందరు పనిగట్టుకుని అవాస్తవ ప్రచారం చేశారన్నారు. డ్రగ్స్ కి తన బిడ్డకు ఎటువంటి సంబంధం లేకపోయినా సోషల్ మీడియా వాట్సాప్ లో అవాస్తవ ప్రచారం చేశారన్నారు. తన కుమారుడితో పాటు నెల్లూరు నుంచి వచ్చిన అందరికీ టెస్టులు తీసుకోవడం జరిగిందని ఆ టెస్టుల్లో అందరికీ నెగిటివ్ వచ్చిందన్నారు నారోటిక్స్ వారు రిపోర్ట్స్ తీసుకుని వచ్చి మీది ఎటువంటి పొరపాటు లేదు మీరు డ్రగ్స్ తీసుకోలేదని మా పిల్లలకు క్లీన్ చీట్ ఇవ్వడం జరిగిందని అందరినీ ఇంటికి వెళ్లాలని

మిగతా 2లో

# రైతుల హమాలిలు ట్రాన్స్పోర్ట్ బకాయిలు 40 కోట్లు దోచుకున్న ప్రభుత్వం

- డిసిఎంఎస్ కి వచ్చిన 2.14 కోట్ల హమాలీ చార్జీలు ఎవరి జేబులోకి వెళ్లాయి
- ప్రసన్న కుమార్ రెడ్డి కి డిసిఎంఎస్ కు ఉన్న సంబంధం ఏమిటి - ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి రైతు ద్రోహి - పోలంరెడ్డి దినేష్ రెడ్డి



నెల్లూరు పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం దోచుకున్న 40 కోట్ల రైతుల హమాలీ ట్రాన్స్పోర్ట్ చార్జీలు దోపిడీ గురుంచి వివరించిన కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి రైతుల వద్ద నుండి 2021 మరియు 2022 సంవత్సరాలకు గాను సేకరించిన కొనుగోలు చేసిన ధాన్యం కి చెందిన హమాలీ ట్రాన్స్పోర్ట్ చార్జీలు దాదాపుగా 40 కోట్ల రూపాయల బకాయిలు కేంద్రం ఎప్పుడో చెల్లించినప్పటికి ఇంతవరకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎందుకు చెల్లించడం లేదు అని ప్రశ్నించారు.అరకొర నిధులు కేవలం 7.65 కోట్ల నిధులు హమాలీ చార్జీలు డిసిఎంఎస్ మరియు సిసైటీ లకి విడుదల చేసినా వారుకూడా ఇంత వరకు రైతులకు పూర్తి స్థాయిలో ఇవ్వకపోవడం చాలా దుర్మార్గం అని తెలిపారు. డిసిఎంఎస్ పరిధిలోకి వచ్చిన 2.14 కోట్ల నిధుల్లో ఒక్క రూపాయి కూడా రైతులకు చేరక పోవడం ఆనిధులు ఏమై పోయాయి ఎవరి జేబులోకి వెళ్లాయి అనేది అనుమానం వస్తుంది అసలు ప్రసన్న కుమార్ రెడ్డికి డిసిఎంఎస్ ఉన్న సంబంధం ఏమిటి ఎందుకు రైతుల బకాయిల విషయంలో పట్టించుకోవడం లేదో అర్ధం కావడం లేదు అని తెలిపారు.జిల్లా కలక్టర్ గారికి రైతు నాయకులు అనేకసార్లు పిర్యాదు చేసిన తరువాత వచ్చిన విచారణా కమిటీకి కూడా నిజాలు తేల్చి డిసిఎంఎస్ డబ్బులు రైతులకు ఇవ్వాలి అని తేల్చి చెప్పినా కూడా రైతులకు ఇవ్వకపోవడం వెనుక ఉన్న కుట్ర ఏమిటి అని ఈ దోపిడీ ఎవరు

మిగతా 2లో

# దొంగ ఓట్లకు చెక్ పెట్టండి

- స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరిగేందుకు అధికారులు సహకరించాలి
- మాజీ మంత్రి పొంగూరు నారాయణ.



**నెల్లూరు మేజర్ న్యూస్:** అవినీతికి తావులేకుండా స్వేచ్ఛాయుత ఓటింగ్‌కు ప్రతి ఒక్క అధికారి సహకరించాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ కోరారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఓటర్ స్పెషల్ డ్రైవ్ సమావేశానికి నారాయణ,టీడీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో కలిసి హాజరయ్యారు. నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్‌తో పలు అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో దొంగ ఓటు అనేది లేకుండా చూడాలని నారాయణ కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఎన్నికల ఓటర్ వెరిఫికేషన్‌పై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. ఎక్కడ కూడా దొంగ ఓట్లకు తావు లేకుండా చూడాలని కమిషనర్‌ను కోరినట్లు చెప్పారు. అదేవిధంగా టీడీపీ బీఎల్ఏలు గుర్తించిన ఓటర్ లిస్టును అందజేసి వెరిఫికేషన్ చేయమని కోరినట్లు తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో అవినీతికి తావు లేకుండా దొంగ ఓట్లను నివారించాలని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని పార్టీలతో పాటు అధికారులు

మిగతా 2లో

# బలం మీరే...బలగం మీరే... భరోసా మీరే...

- సమిష్టి కృషితో జగనన్న కిచ్చిన మాటను నిలుపుకుందాం
- నాయకులు, పరిశీలకులఆత్మీయ సమావేశం లో ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలో రానున్న ఎన్నికల్లో పోటిలో నిలచేందుకు సైతం భయపడుతున్నారంటే మా వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులే నని,నా బలం, నా బలగం, నా రాజకీయ భరోసా అని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.మంగళవారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని ఆయన నివాసంలో నాయకులు, పంచాయతీ పరిశీలకులు, ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికలపై వారికి పలు సూచనలు, సలహాలు అందచేస్తూ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ తమ సోదరుడు దివంగత

మిగతా 2లో

# బలం మీరే...బలగం మీరే... భరోసా మీరే...

మంత్రి గౌతమ్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో పోటి చేసినప్పటి నుంచి అందరూ వెన్నుదన్నుగా నిలిచారని, ప్రతి గ్రామంలో పార్టీని పటిష్టం చేశారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల నుంచి బరిలో నిలిచేందుకు సైతం అభ్యర్థులు భయపడుతున్నారంటే కార్యకర్తలు, నాయకులు, అభిమానుల వల్లే సాధ్యమైందని అన్నారు.ఆత్మకూరు నియోజకవర్గంలో తాను శాసనసభ్యునిగా ఎన్నికై ఒకటిన్నర సంవత్సరాలు అయిందని, మీ అందరూ పూర్తిస్థాయిలో సహకారం అందించారని, నియోజకవర్గంలో తెలిపిన అభివృద్ధి, సంక్షేమపనుల కార్యాచరణ కోసం ప్రతి మూడు నెలలకోసారి పర్యవేక్షణ చేయడం జరిగిందని, గ్రామాల్లో అభివృద్ధి పనుల నిర్వహణ కోసం ఒక పంచాయతీకి చెందిన నాయకుడిని మరో పంచాయతీకి పరిశీలకులుగా నియమించడం జరిగిందని అన్నారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమం మరింత అభివృద్ధి చేసుకునేందుకు, పార్టీ నాయకులు సమిష్టిగా మారేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయన వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ తరపున తాను రెండు హామిలు ఇచ్చానని, అందులో ఒకటి 10 సంవత్సరాల్లో ఆత్మకూరు నియోజకవర్గాన్ని నెం.1 స్థానంలో నిలబెట్టడం అని, అది అందరి సమిష్టి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని వివరించారు. పంచాయతీ, వార్డుస్థాయి నుంచి ప్రతి ఒక్కరం కష్టపడి పనిచేసి బాధ్యతాయుతంగా చేస్తేనే ఇది సాధ్యమవుతుందని అన్నారు.

ప్రతి పంచాయతీ, సచివాలయం పరిధిలో కోరుకునే అభివృద్ధి, సంక్షేమ పనులు ముందుకు సాగాలంటే ప్రతి ఒక్కరం వాటన్నింటిని నమోదు చేస్తే గ్రామ మెనిఫెస్టోగా మారుతుందని, దీని ద్వారా ప్రతి గ్రామానికి ఏం అవసరమవుతాయో తెలుసుకుని చేసుకుంటూ పోవచ్చునని అన్నారు. ఇందుకోసం ప్రతి పంచాయతీ ఇద్దరు, ముగ్గురు నాయకులను నియమించడం జరిగిందని, వారుగ్రామానికిఅవసరమైన అన్నిపనులునిర్వహించేందుకు తన దృష్టి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చేసే విధంగా చూస్తారని అన్నారు.కార్యాచరణ, ప్రణాళిక ద్వారా అభివృద్ధి సాధించవచ్చునని విక్రంరెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి వ్యవస్థల్లో భాగంగా రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించామని, దీని ద్వారా ఇప్పటి వరకు 32 వేల నోషనల్ ఖాతాలు పరిష్కరించగలిగామని, చుక్కల భూములు, సాదాబైనామా సమస్యలు పరిష్కరించడం జరిగిందని వివరించారు. పంచాయతీలు, వార్డులకు ఇన్ చార్జిలుగా నియమించిన వారు ఇంకా ఇలాంటి సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తే సమస్యలుపరిష్కారమవుతాయనివివరించారు.పంచాయతీలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ పనులపై ఇన్ చార్జిలుగా నియమించిన వారితో పాటు నాయకులు కూడా పర్యవేక్షించాల్సి ఉంటుందని, దీని ద్వారా పనులు వేగంగా జరుగుతుతాయని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో విద్య, వైద్యం, వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చారని, రూ.2.50 లక్షల కోట్లు ప్రజలకు అందచేశారని, అమ్మఒడి, నేడునేడు ద్వారా ప్రభుత్వ విద్యను అందరికి చేరువ చేశారని వివరించారు. ఇలాంటి పథకాలు పెట్టినప్పుడు ప్రతిపక్షాలు విమర్శించడం జరిగిందని, అయితే ఇప్పుడే వారు ఈ పథకాలకు మరింత నగదు అందచేస్తామని చెప్పుకుంటూ వస్తున్నారని అన్నారు

ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటారని, ప్రభుత్వం ద్వారా ప్రతి పేద కుటుంబం అభ్యున్నతి సాధించేలా కష్టపడుతుంటారని, ఆయనకు నేను ఆత్మకూరు నియోజకవర్గాన్ని టాప్-10లో నిలబెడుతానంటూ ఇచ్చిన మాటను అందరి భాగస్వామ్యంతో నెరవేర్చాలన్నారు.

రానున్న ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సంసిద్ధమై సన్నద్దులు కావాలని, నియోజకవర్గంలో ప్రతి కష్టర్ కు ఒకరు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని, ప్రచార సామాగ్రి పంపిణీ దగ్గర నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి కష్టర్ లో ఉండే ఓటర్లతో సత్సంబంధాలు కలిగి ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి ఓటు ముఖ్యమైనదని, ఓటర్ల జాబితాలో నూతనంగా చేర్చిన ఓట్లు చేర్పులు జరిగాయా లేదా చూడాలని అన్నారు. వచ్చే మూడు నెలల పాటు ప్రతి క్లష్టర్ పరిధిలో ఎన్నికల ప్రక్రియలో ప్రధాన పాత్ర పోషించే విధంగా చూడాలని అన్నారు. సమిష్టి కృషితో పూర్తి సన్నధంతో ఎన్నికలకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లోని వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభుత్వ సహాయంలో దళిత గిరిజనులకు మొండి చేయి

**దక్కిలి మేజర్ న్యూస్** : గత పది రోజుల క్రితం వచ్చిన మీచౌంగ్ తుఫాన్ కు మండలంలో ఇబ్బందులకు గురైన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం, నిత్యవసరం పంపిణీలో దళిత గిరిజనుల కాలనీలలో 20%శాతం మాత్రమే పంపిణీ చేశారని మిగిలిన వారికి పంపిణీ చేయకపోవడంతో వారు తీవ్రంగా ఆవేదన ఇబ్బందులకు గురయ్యారని గతంలో టిడిపి ప్రభుత్వం మొదట దళిత గిరిజన కాలనీలో తుఫాన్ పరిహారాన్ని అందించి ఆ తర్వాత గ్రామాలలో సహాయం చేసే వారిని అయితే ఈ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరించడం విడ్డూరమన్నారు తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చల వేణుగోపాల్. ఈ సందర్భంగా మంగళవారం దక్కిలి తహసిల్దార్ రమేష్ బాబు కు దళిత గిరిజనులకు పూర్తిస్థాయిలో తుఫాన్ పరిహారాన్ని ప్రతి ఒక్కరికి ఇవ్వాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాల వేమయ్య, ఊదురు శివ, గిరిజన నాయకులు గణికాడ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని కలిసిన పి ఆర్ టి యు నాయకులు.



**నెల్లూరు మేజర్ న్యూస్** నెల్లూరులో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వారి కార్యాలయంలో పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య, అప్పారావు, పి ఆర్ టి యు నాయకులు మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు కలిసి ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి వారికి తెలియజేశారు.అనంతరం పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులను ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి శాలువాతో సన్మానించారు.

## కొంతమంది భజన బృందానికి సవాల్ విసురుతున్న తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ షేక్ . మహమ్మద్ షరీఫ్ .

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేటలో కులాలకు, మతాలకు అతీతముగా ప్రజలకు సేవ చేసిన నాయకుడు 786 రఫీ భాయ్ కాకుండా ఇంకెవరైనా ఉంటే చూపించండి నాయుడుపేట పట్టణములోని నడి బొడ్డులో ఉన్న కలగూరిపేటలో రూ. 4 లక్షల రూపయలు తన సొంత డబ్బు ఖర్చుపెట్టి వినాయకుడి గుడిని కట్టిన నాయకుడు మా 786 రఫీ భాయ్ . . . మాలయికోట (మునిరత్నం నగర్) లో అక్షరాలా రూ. 3 లక్షలరూపాయలు తన సొంత డబ్బు ఖర్చుపెట్టి అక్కడున్న పేదలకు విశాలమైన స్థలములో గుడిని కట్టించి అక్కడి నివాసితుల గుండెల్లో నిలిచిన ప్రజా నాయకుడు మన 786 రఫి భాయ్ . . . క్రిష్టియన్ బరియల్ గ్రౌండ్ ప్రహరీగోడను నిర్మించడానికి ఎంపీ గ్రాంట్ ద్వారా నిధులను తీసుకువచ్చి స్థానిక క్రిష్టియన్స్ ల మన్ననలు పొందిన ఏకైక నాయకుడు మన 786 రఫి భాయ్ . . . . పట్టణంలోనె చరిత్ర గల జామియా మస్జీద్ నిర్మాణానికి ఒక లారీ సిమెంట్ ఇచ్చి తన గొప్పతనాన్ని చాటుకున్న వ్యక్తి మన 786 రఫీ భాయ్ . . . . . . సాకల కాలనీలో ఉన్న ఆక్సా మసీదు నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని చేసిన వ్యక్తి మన 786 రఫీ భాయ్ . . . .మొన్నటికి మొన్న వచ్చిన గాలి వానకి ముస్లిం స్మశానవాటిక ప్రహరీ గోడ కూలిపోతే మున్సిపల్



కమిషనర్ తో మాట్లాడి మున్సిపల్ ఫండ్ మరియు అది కూడా సరిపోకపోతే తన సొంత డబ్బు 50,000/- రూపాయలు ఖర్చుపెట్టి గోడను కట్టించ్చారు . . . . రీసెంట్ గా పొగగొట్టం కాలని వాసులు ఒక అధికార పార్టీ నాయకుడి వల్ల పడుతున్న కష్టం అక్కడి స్థానికులు తన దృష్టికి తేవడం తో తనదైన శైలిలో విజసాయిరెడ్డి తో మాట్లాడి ఆ అధికార పార్టీ కబ్జాదరుని కోరలనుండి కాపాడి స్థానికులకు స్థలం మరియు ఇళ్లకు కరెంట్ తీసిచ్చిన వ్యక్తి మన 786 రఫీ భాయ్ . . . . కరోనా సమయంలో తన ప్రాణాల సైతం లెక్క చేయకుండ ప్రతి కాలని తిరిగి వారికి సహాయం చేసిన వ్యక్తి మన 786 రఫీ భాయ్ . . . .

## ఎవ్వరినీ విడిచి పెట్టే ప్రసక్తే లేదు



గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చారన్నారు. కొంతమంది తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక ఈర్షతో అనేక కుట్రలకు తెర లేపారన్నారు. చివరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి కూడా ఆపాదించి ప్రచారం చేయడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. సోషల్ మీడియాలో అలాగే అవాస్తవాలు ప్రచారం చేసిన ప్రతి ఒక్కరికి లీగల్ నోటీసులు జారీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తన బిడ్డ జోలికి వచ్చిన ఏ ఒక్కరిని కూడా వదిలే ప్రసక్తే లేదన్నారు. అందరి లెక్కలు తేల్చే సమయం కూడా వచ్చిందని ఆయన హెచ్చరించారు.

## రైతుల హమాలిలు ట్రాన్స్పోర్ట్ బకాయిలు 40 కోట్లు దోచుకున్న ప్రభుత్వం

చేస్తున్నారు అని ప్రశ్నించారు. రైతుల కష్టాన్ని దోచుకుంటున్న ఈ ప్రభుత్వం ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వం అని ముఖ్యమత్రి రైతు ద్రోహి అని పట్టించుకోని జిల్లా మంత్రి మరియు డెల్టా ప్రాంత ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డిలు రైతు కష్టాన్ని దోచుకుంటున్న దోపిడీ దారులు అని తీవ్ర విమర్శ చేశారు.వెంటనే రైతు బకాయిలు చెలిచక పోతే రైతు ఉద్యమం చేపడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ రైతు అధికార ప్రతినిధి మాతూరు శ్రీనివాసులు రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య,కోవూరు మండల అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి,ఇందుకూరు పేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేంద్ర,జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్,ఎస్. సి సెల్ జిల్లా ప్రధాకార్య దర్శి విజయ్ బాబు,కోవూరు మండల ఎస్.సి.సెల్ అధ్యక్షుడు మహేష్, ఐటిడిపి కోవూరు నియోజకవర్గ కన్వీనర్ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లకు చెక్ పెట్టండి

సైతం సహకరించాలని ఆయన కోరారు. అనంతరం టీడీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఓటర్ లిస్టులో చాలా అవకతవకలు ఉన్నాయన్నారు. గతంలో గందరగోళంగా ఉండడంతో ఓటర్లు చాలా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. దొంగ ఓట్లకు చెక్ పెట్టాలన్నారు. నగర నియోజకవర్గ పరిధిలో దాదాపు ఆరు వేల ఓట్ల వరకు తప్పొప్పులు ఉన్నాయని, 13 వేల ఓట్ల వరకు అడ్రస్‌లో డోర్ నెంబర్లు లేవని అజీజ్ చెప్పారు. ఈ మేరకు సవరణలు చేయాలని కమిషనర్‌ను కోరామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వరప్రసాద్, ఐటీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు రసూల్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు దర్శి హరికృష్ణ,విజయ్, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించండి- తాసిల్దార్ సుధాకర్

**సీతారామపురం మేజర్ న్యూస్**సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని మండల తాసిల్దార్ సుధాకర్ తెలిపారు. మంగళవారం నాడు సీతారామపురం బిట్ వన్ సచివాలయాన్ని ఆయన ఆకస్మిన్ అతనికే చేసి సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు. సచివాలయ పరిధిలోని ఏఎన్ఎం ఎప్పటికప్పుడు సచివాలయ పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలని తెలిపారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నటువంటి వారిని గుర్తించి ,మెరుగైన వైద్యం జిల్లా ఆస్పత్రిలో అందేలా చూడాలని తెలిపారు. పంపిణీకి సిద్ధంగా ఉన్న ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను పరిశీలించి త్వరగా ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు పంపిణీ చేసేలా చూడాలని సిబ్బందికి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనం పథకాన్ని రోజుకు ఒక వాలంటీరు, సచివాల సిబ్బంది తనిఖీ చేసి అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

సూర్య
బుధవారం20 డిసెంబర్2023

## కాటేపల్లి లో పశు విజ్ఞాన బడి కార్యక్రమం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలో ని తమిదపాడు పశువైద్య కేంద్రం పరిధిలోని కాటేపల్లి రైతు బరోసా కేంద్రంనందు డా. కొమ్మి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పశు పోషకులకు పశువిజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంనంధు రైతులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డ్స్,1962 అంబులెన్స్ సేవలు, జీవాలకూ పారుడు రోగ నివారణకు టీకాలు గురించి, రైతు బరోసా కేంద్రం ద్వారా ఇచ్చే ఆరోగ్యసంరక్షణ కార్డులు పంపిణీ గురించీ వివరించారు.ఈ కార్యక్రమంలో బుక్కపురం ఆర్.బి.కె పశు సహాయకులు హజరత్ య్యతమీద పాడు పశు వైద్య కేంద్రం పశు సహయకులు మరియు పాడి రైతులు పాల్గొన్నారు

## నాలుగో రోజుకు చేరిన

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండల విద్యాశాఖ కార్యాలయ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న పెన్డౌన్ కార్యక్రమం నాలుగో రోజుకు చేరింది మంగళవారం నిరసన కార్యక్రమంలో భాగంగా మోకాళ్లపై నిలబడి తమ నిరసనను వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మినిమం టైం స్కేల్ ఇవ్వాలని పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని పెన్డౌన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు 20వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో మౌనిక జమీర్ ఎన్ మాచర్ల హజాత్ రెడ్డి షేక్ బాషా జలీల్ మధు తదితరులు ఉన్నారు

## ఈ నెల 21వ తేదీ నుంచి 11 రోజులు పత్రీజీ ధ్యాన మహాయాగం

## వింజమూరు పిరమిడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు.

**వింజమూరు మేజర్ న్యూస్** రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ లోని మహేశ్వర మహా పిరమిడ్ ప్రాంగణంలో పత్రీజీ ధ్యాన మహాయాగం జరుగుతుందని, అందరు ఈ కార్యక్రమానికి హాజరు హాజరుకావాలని వింజమూరు పిరమిడ్ మాస్టర్ బి వెంకటేశ్వర్లు తెలిపారు వింజమూరులోని శ్రీ వేదవ్యాస వశిష్ట పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం నందు ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని అతిపెద్ద పిరమిడ్ ఈ మహేశ్వర మహా పిరమిడ్ అని, ఇందులో ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు అద్భుతమైన సంగీతంతో కూడిన ప్రాతఃకాల ధ్యానం ఉంటుందని, 8 గం నుంచి అనేకమంది ఆధ్యాత్మికవేత్తల సందేశాలు, సినీ ప్రముఖుల అనుభవాలు, చిన్నారుల నృత్యాలు, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి ఆహ్వానితులేనని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరికి ఉచితంగా భోజనము, వసతి కల్పిస్తున్నట్లు రోజుకి ఒకటిన్నర లక్ష మంది కార్యక్రమానికి హాజరవుతున్నట్లు వారు చెప్పారు ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారంతా భాగ్యవంతులు, ధన్యాత్ములు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 11 రోజులపాటు పిరమిడ్ మెడిటేషన్ చానల్లో %ూవీజ% లో వీక్షించవచ్చునని తెలిపారు.

# గ్రంధి అంతిమ యాత్రలో పాల్గొన్న కావ్య క్రిష్ణారెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణమాజీ మున్సిపల్ చైర్మన్ మరియు మాజీ ఏఎంసి చైర్మన్,తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గ్రంధి యానాదిశెట్టి మరణించిన విషయం తెలిసింది. అయితే సోమవారం మరణించిన విషయం ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డికి తెలియడంతోనే హుటాహుటిన బయలుదేరి కావలికి చేరుకున్నారు. మంగళవారం ఉదయాన్నే ఆయన గృహాన్ని కి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి , అంతిమ యాత్రలో గ్రంధి పాడెను మోశారు. యానాదిశెట్టి తన రాజకీయ గురువుకు అంతిమ వీడ్కోలు పలికారు. యానాదిశెట్టి లేని లోటు ఒక్క తెలుగుదేశం పార్టీ కాకుండా కావలి పట్టణ ప్రజలతో, పట్టణ ప్రజలకు తను చేసిన సేవలు మరువలేనివని తనతో ఉన్న పార్టీ అనుబంధము మరియు వ్యక్తిగతంగాతనకు ఉన్న స్నేహబంధం తీర్చలేనిదని తన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గ్రంధి అంతిమయాత్ర చివరి వరకు ఉండి అంతిమ వీడ్కోలు పలికారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు...



## కావలి కాలువకు 400. క్యూసెక్కుల నీరు విడుదల...

## ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి...

**సంగం. మేజర్ న్యూస్.** సంగం కావలి కాలువ రెగ్యులేటర్ నుండి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి కాలువకు 400 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేసే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి రైతులు, నాయకులతో కలిసి ఆయన నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు కే రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని సాల్వ్ కప్పి సత్కరించారు. అనంతరం కావలి కాలువ రెగ్యులేటర్ పరిసర ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి కాలువ ఆయకట్టు పరిధిలో ఉన్న ప్రతీ ఎకరాకు సాగునీరు అందించే చర్యలు చేపడుతున్నామని అన్నారు. తుఫాన్ ప్రభావంతో వర్షాలు పడటం తో సోమశిల డ్యాంకి ..పలు చెరువులకు నీరు చేరాయని అన్నారు.దేవుడు దయ వలన మరలా మరోసారి వర్షాలు పడితే రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగుతాయని తెలిపారు.సాగునీరు పుష్కలంగా ఉండటం తో డెల్టాతో పాటు నాన్ డెల్టాకు పంటలు పండించుకునే అవకాశం రావడం సంతోషకరంగా ఉందని అన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలలో రాష్ట్రం లో సాగు నీటి కొరత ఉండదనిపేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో కరువు తాండవిస్తుందని ఎద్దేవా చేశారు.రైతులు సాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకుని పంటలు పండించుకోవాలనిసూచించారు.అడిగిన వెంటనే కావలి కాలువకు సాగు నీరు అందించిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కి,జిల్లా కలెక్టర్,ఇరిగేషన్ అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని అన్నారు.రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గం వైసీపీ నాయకులు,రైతులు, పాల్గొన్నారు.

# గ్రంధి యానాదిశెట్టి

# అంతిమయాత్రలో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు.





## స్వచ్ఛందంగా షాపులు మూసి నివాళులు అర్పించిన ఆర్యవైశ్యులు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ప్రముఖ రాజకీయవేత్త ,అపర చాణిక్యుడు కావలి పట్టణ ప్రజల్లో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ప్రజలు మన్నన పొందిన వ్యక్తి , యనాదిశెట్టి మరణం కావలి పట్టణ ప్రజలకు జీర్ణించుకోలేకపోతున్నారు. కావలి పట్టణ ప్రజలలో అతను ప్రజలకు గ్రంధి కి ఉన్న సంబంధం అటువంటిది అలాంటి వ్యక్తి చనిపోవడం ఎంతో బాధాకరంగా ఉందని అంతిమయాత్రికి విచ్చేసిన ప్రముఖ నాయకులు ప్రజలు తెలిపారు. ఆయన మరణం కావలి పట్టణ ప్రజలకు రాజకీయ నాయకులకు ఎంతో మనోవేదనకు గురయ్యారు. మంగళవారం ఆయన అంతిమయాత్రకు ఆయన అభిమానులు వేలాదిమందిగా ఇంటికి చేరుకొని, ఇంటి దగ్గర నుండిఆర్యవైశ్యులు యువకులు ఆయన అభిమానులు,రాజకీయ నాయకులు,పార్టీల అతీతగా ర్యాలీగా బృందావన కాలనీ వరకువెళ్లి మరల తిరిగి అంతిమ దహన సంస్కారాలుజరిగే ప్రదేశం వరకు సాగినవి. కావలి పట్టణంలోని ప్రజలు అంతిమయాత్రకు జనాలు పోటెత్తారు. అణువణుల బాణసంచా కాలుస్తూ, గ్రంధి అమరహే అంటూ నినాదాలు చేస్తూ ,ఈ అంతిమయాత్ర సాగింది. ఆర్యవైశ్యుల అయితే స్వచ్ఛందంగా తమ షాపులు బంద్ చేసి తమ నాయకుడు మరణించిన బాధను తట్టుకోలేక మనోవేదంలో , కావలి పట్టణ ప్రజలకు ఆయన మరణం కలచివేసిందని చెప్పుకో వచ్చు. ఎంతోమంది తన శిష్యులుగా చేర్చి చేర్చుకొని వారికి రాజకీయ భిక్ష పెట్టినటువంటి వ్యక్తి అని తెలిపారు .గ్రంధి యానాది శెట్టి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు, కావలి టిడిపి ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, కావలి టిడిపి నాయకులు కావ్య కృష్ణారెడ్డి, కావలి ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి క్లబ్ సెవెన్ లైన్స్, చాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ స్వచ్ఛంద సంస్థలు వేలాదిమంది అభిమానులు పాల్గొన్నారు.

### పేదవాళ్ళ పెద్దన్నగా ప్రధాని నరేంద్రమోడీ

### - అన్నివర్గాల సంక్షేమం లక్ష్యం

### -అన్ని ప్రాంతాల అభివృద్ధి ఆశయం

### -వికసిత్‌భారత్‌లో బిజెపినేత "కంది"




**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** భారతదేశంలో పేదవారికి అన్నగా , గ్రామీణప్రాంతాల అభివృద్ధి ఆశయంగా, అన్నివర్గాల సంక్షేమం లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి వ్యవహరిస్తున్నారని, అత్యధికంగా నిధులు కేటాయిస్తున్నారని ఆత్మకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం రావులకొల్లు చెర్లోయడవల్లి గ్రామాల్లో మంగళవారం ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో సచివాలయ స్థాయి వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పధకాల గురించి వివరించారు. ఎవరెవరు లబ్దిపొందారు, ఇంకా ఎవరైనా అర్హులున్నారా అని వారు తెలుసుకున్నారు. తొలుత ప్రధానమంత్రి సందేశాన్ని మండలపరిషత్ పాలనాధికారి కె.శ్రీనివాసరావు చదివి విన్పించారు. అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఆయుష్మాన్‌భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఉజ్వలయోజన పధకం ద్వారా వంటగ్యాస్‌కనెక్షన్లు , నూతన సంవత్సర క్యాలెండర్లు, కేంద్రప్రభుత్వసంక్షేమపధకాల వివరాల బుక్‌లెట్లు ఈసందర్భంగా పంపిణీ చేశారు. కార్యక్రమ లక్ష్యం గురించి ఎండివో ఐజాక్‌ప్రవీణ్ వివరించారు. పలువర్గాల సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పధకాలను గురించి ఆయన వివరించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు రామిరెడ్డి ఉషారాణి,ల అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి ప్రసంగిస్తూ పేదప్రజల అభ్యున్నతికోసం నరేంద్రమోడీ అహర్నిశలు నిరంతరకృషి సాగిస్తున్నారన్నారు. పేదలముఖాల్లో చిరునవ్వుచూడాలన్నదే ప్రధాని సంకల్పమన్నారు. అత్యంత దూరదృష్టితో ఆయన పథకాలు రూపొందించి అమలుచేస్తూ పాలన సాగిస్తున్నారని,అనేక సంస్కరణల ద్వారా ప్రజలకు ప్రయోజనం కల్గించారని మల్లికార్జునరెడ్డి వివరించారు. గ్రామీణస్థాయి ప్రజాసమస్యలను గుర్తెరిగి ఆయా సమస్యలపరిష్కారానికి ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని, పేదలకు ఇళ్ళు, జాతీయరహదారులు, ఆయుష్మాన్‌భారత్‌ఆరోగ్యపథకం, వంటగ్యాస్‌కనెక్షన్లు, ఉపాధిహామీ పధకంద్వారా పేదలకు ఉపాధి, గ్రామీణప్రాంతాల అభివృద్ధి, మౌళికవసతులకల్పన, అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సరఫరా, పేదమహిళల ఆత్మగౌరవ పరిరక్షణకు స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, రైతన్నలకు పెట్టుబడి సాయంగా ప్రధానమంత్రి కిసాన్‌యోజనద్వారా ఏడాదికి ఆరువేల రూపాయల ఆర్థికసాయం తదితర అనేకానేక కార్యక్రమాలు అమలుచేస్తున్నారని, ఇలాంటి ప్రధానమంత్రి భారతదేశానికి పాలన అందిస్తుండడం ప్రజల అదృష్టమని, మరోదపా ప్రజలు ఆయనను ఆదరించాలని, ఆశీర్వదించాలని, రానున్న ఎన్నికల్లో పట్టంగట్టాలని మల్లికార్జునరెడ్డి కోరారు. ప్రపంచదేశాలన్నీ భారతదేశం వైపుచూసేలా పాలన సాగిస్తున్నా నరేంద్రమోడీని అందరూ గుర్తించి ఆదరించాలని ఆయన కోరారు. కేంద్రప్రభుత్వం అమలుచేసే పధకాలను అర్హులైన వారంతా కుల,మత,పార్టీలకతీతంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మండల విస్తరణాధికారిణి టి.ఉషారాణి, మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ నయోమి, వైకెపి ఏపిఎం వెంకమ్మ, ఎన్‌ఆర్‌యిజిఎస్ ఏపివో ఎం.శిరీషా, మహిమలూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అనూషా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, రెండు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మొండిగాజగన్ .... జగమొండిగా అంగన్....





### -ఎనిమిదవరోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

### -వంటావార్పుతో నిరసన

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల న్యాయమైన కోర్కెల విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మొండిగా వ్యవహరిస్తుండగా అంగన్‌వాడీలు కూడా జగమొండిగా వ్యవహరిస్తున్నారు. అంగన్‌వాడీల న్యాయమైన కోర్నెలను ఆమోదించేంతవరకు, తమ డిమాండ్లను సాధించేంతవరకు తమ పోరాటం ఆగబోదని యూనియన్ నాయకులు చెబుతున్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతమంగళవారం నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె మంగళవారానికి 8వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. దాంతోపాటు అక్కడే వంటావార్పు కార్యక్రమం నిర్వహించి, అక్కడే భోజనాలు చేసి తమ నిరసనను వినూత్నంగా తెలిపారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు నినదించారు. చర్చలంటూ పిలిచిన పాలకులు తమ ప్యాయమైన కోర్కెలను ఆమోదించడకుండా నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరమని, తమ కోర్కెలను ఆమోదించేంతవరకు తాము సమ్మె విరమించేదిలేదని,అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టించి విఆర్వోలు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బందితో కేంద్రాలను నిర్వహించడం అత్యంత దారుణంగా ఉందని, న్యాయమైన తమ కోర్కెల సాధనకు శాంతియుతంగా తమ హక్కుగా ఉద్యమం నిర్వహిస్తుంటే అణగదొక్కేయత్నం, ప్రత్యామ్యాయత్నం చేయడం దుర్మార్గమని, ఎంతకాలం వారిచేత నిర్వహిస్తారని వారు ప్రశ్నించారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్సర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శి ఎన్.చక్రి, ఇతర నాయకులు తదితరులు ప్రసంగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెబాటకు నిర్ణయించుకొని గతమంగళవారం నుండి విధులకు హాజరుకావడం లేదని, అయినా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని, ఏమాత్రం కనికరించడంలేదని, ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపధకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శి ఎన్. చక్రి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వపధకాకు ముమ్మరప్రచారం గావిస్తున్న బిజెపినేత "కంది"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో బిజెపినేతలు కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమపధకాలకు ముమ్మరప్రచారం గావిస్తున్నారు. ప్రధానంగా ఆత్మకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్‌గా ఇటీవలనే నియమితుల బాధ్యతలు స్వీకరించిన కంది మల్లికార్జునరెడ్డి అత్యంత చురుగ్గా, ఉత్సాహంగా పార్టీపటిష్టం కోసం, కేంద్రంలోని బిజెపి పాలనా విధానాలు, అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమపధకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. అదీగాక ప్రభుత్వం సచివాలయాల స్థాయిలో వికసిత్‌భారత్‌సంకల్పయాత్ర కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ఇదొక మంచి అవకాశంగా భావించిన మల్లికార్జునరెడ్డి ప్రతిరోజూ గ్రామాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో క్రమంతప్పకుండా పాల్గొంటూ కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న జాతీయరహదారులు, జాతీయవిపత్తులకు కేంద్రప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు, పేదలకు పక్కాగృహాలు, ఆయుష్మాన్‌భారత్‌ఆరోగ్యపధకం, వంటగ్యాస్‌కనెక్షన్లు, ఉపాధిహామీ పధకంద్వారా పేదలకు ఉపాధి, గ్రామీణప్రాంతాల అభివృద్ధి, మౌళికవసతులకల్పన, అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సరఫరా, పేదమహిళల ఆత్మగౌరవ పరిరక్షణకు స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, రైతన్నలకు పెట్టుబడి సాయంగా ప్రధానమంత్రి కిసాన్‌యోజనద్వారా ఏడాదికి ఆరువేల రూపాయల ఆర్థికసాయం తదితర కార్యక్రమాలను సుదీర్ఘంగా ప్రజలకు వివరిస్తున్నారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన కొద్దిరోజుల్లోనే వికసిత్‌భారత్‌సంకల్పయాత్ర కార్యక్రమాలు అమలుచేస్తుండడంతో కేంద్రప్రభుత్వ పధకాలు, తద్వారా గ్రామాల్లో



సమకూరుతున్న మౌళికవసతులు, జరుగుతున్న అభివృద్ధి, పరిష్కారమవుతున్న సమస్యలు, అన్నివర్గాలకు ప్రయోజనం కల్గిస్తున్న సంక్షేమపథకాలు తదితరాలను ప్రజల్లోకి ముమ్మరంగా తీసుకెళ్ళేలా ప్రత్యేకంగా ప్రయత్నిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కేంద్రపధకాలను ప్రజల్లోకి తీసుకెళుతుండడం రానున్న ఎన్నికలకు బిజెపికి పునాదులుగా పలువురు భావిస్తున్నారు.

### 685 కుటుంబాల వరద బాధితులకు రూ. 14,61,000 అందజేశారునగదు సాయం. అందజేసిన నాయుడుపేట జడ్పీటిసి కట్టా జ్యోతి రెడ్డి



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.**నాయుడుపేట మండలం లోని మేనకూరు సచివాలయ పరిధిలో మంగళవారం వరద బాధితులకు నాయుడుపేట జడ్పీటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి ప్రభుత్వం అందించిన నగదు సాయాన్ని 685 కుటుంబాల బాధితులకు రూ 14,61,000 అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి మాట్లాడుతూ వరద బాధితుల కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తక్షణమే ప్రజలకు అవసరమైన నిత్యవసర వస్తువులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆదేశించినట్టు తెలిపారు.ప్రభుత్వం వరదబాధితులను ఆదుకుంటుందని తెలిపారు.ప్రభుత్వ సాయం పేదప్రజలకు ఊరటరిస్తుందన్నారు. తుఫాన్ సమయంలో అన్ని విధాలుగా సేవలు అందించిన అన్ని ప్రభుత్వ రంగ ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మేనకూరు సర్పంచ్ సిహెచ్ సురేష్, వీఆర్వో శ్రీనివాసులు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి గోవర్ధన్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఓ విజయ్ కృష్ణ, కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజర్ షేక్ రఫీ, అకౌంటెంట్ నరేంద్ర, పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### తుఫాను బాధితులకు నగదు పంపిణీ చేసిన కౌన్సిలర్ పాలేటి నాగార్జున.





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.**సూళ్లురుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు మంగళవారం నాయుడుపేట మునిసిపాలిటీ ఆర్ముగం నగర్ సచివాలయం మరియు భరత్ నగర్ సచివాలయం పరిధిలోని 2వ వార్డు ఎన్ ఎస్ ఆర్ కాలనీ మరియు ఎన్.బి.కె.ఆర్ కాలనీలో ఆ వార్డు కౌన్సిలర్ పాలేటి నాగార్జున వరద బాధితులకు ఒక్కో కుటుంబానికి రూ2500 చొప్పున అందజేశారు. ఈసందర్భంగా నాగార్జున మాట్లాడుతూ,ప్రకృతి విపత్కర పరిస్థితుల్లో ఇంత తొందరగా సహాయం అందించిన ప్రభుత్వం దేశంలో ఒక్క జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నారు,ఎమ్మెల్యే సంజీవయ్య కొంతమంది నష్టపోయి సహాయం పొందని వారిని మళ్లీ అధికారులతో వెరిఫై చేయించి ఎవ్వరికీ చీరలో వారందరికీ ప్రభుత్వ సహాయం అందేలా చేశారన్నారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి కామిరెడ్డి మోహన్ రెడ్డి,సచివాలయ కన్వీనర్ ముత్యాల రెడ్డి,విఆర్వో పద్మనాబిరెడ్డి,వాలంటీర్లు కాలనీ వాసులు పాల్గొన్నారు

# వంట వార్పు తో అంగన్వాడీల నిరసన.





### ఎనిమిదవ రోజూ కొనసాగిన నిరసన.

**నాయుడుపేట, (మేజర్ న్యూస్):**న్యాయమైన తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నాయుడుపేట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు వంటావార్పు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి శ్యామలమ్మ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని, యాప్స్ సిస్టమ్ తొలగించాలని, ఇతర న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుతం మమ్మల్ని బయపెట్టాలని శతవిధాల ప్రయత్నిస్తుందన్నారు. దయచేసి మమ్మల్ని బయపెట్టాలని చూడొద్దన్నారు. తాము ఎవరికి అధరము, బెదరం. మా డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా మా పోరాటాన్ని ఆపలేరన్నారు. ముఖ్యమంత్రికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా పాదయాత్ర లో నుదిటి పై ముద్దులు పెట్టి తెలంగాణ కన్నా 1000 రూపాయలు అధికంగా ఇస్తా అని చేసిన వాగ్దానానికి కట్టుబడి ఉండాలన్నారు.

సిఐటియూ జిల్లా కార్యదర్శి శివకవి ముకుంద మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఎన్ని సవాళ్లు ఎదురైనా వారికి అన్ని రకాలుగా అండదండలు అందించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తూ అంగన్వాడీలు చేయాల్సిన పనులను సచివాలయ సిబ్బందితో చేయించాలని చూస్తుందన్నారు. అందువల్ల అనేక చోట్ల పిల్లలకు రక్షణ కరువవుతుందన్నారు. ఇప్పటికే పలు చోట్ల ఈ పరిస్థితి చూస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తల పని సచివాలయ సిబ్బంది తో చేయిస్తున్నారు. అలాగే త్వరలో మున్సిపల్ వర్కర్లు సమ్మెలోకి వెళ్తున్నారు. వారి పని కూడా సచివాలయ సిబ్బందితో చేయిస్తారా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు, ఉద్యోగులు బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా కమిటీ సభ్యులు మునిరాజ,మండల సిఐటియు అధ్యక్షులు మహేష్ ,వి. శ్యామలమ్మ, విజయమ్మ, సుకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పగిలిన అంగన్‌వాడీకేంద్రాల తాళాలు





**-గునపాల ప్రయోగాలు**

**-అడ్డుకుంటున్న జనాలు**

**-పోలీసులకు ఫిర్యాదులు**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఎట్టకేలకు అంగన్‌వాడీలపై ప్రత్యక్షకార్యాచరణ ప్రత్యామ్నాయ యత్నాలకు తెరతీసింది. ఆత్మకూరులో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను గునపాల ప్రయోగంతో విఆర్వోలు, సచివాలయాల సిబ్బంది, వాలెంటీర్లద్వారా పగులగొట్టించి కేంద్రాల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. పలుచోట్ల అక్కడి జనాలు అడ్డుకోసాగారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ కేంద్రాల తాళాలను పగులగొట్టారంటూ పోలీసులకు ఫిర్యాదులు చేశారు. సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గత మంగళవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు. అందులోబాగంగా ఆత్మకూరులో కూడా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారానికి 8వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ప్రతిరోజూ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట బైఠాయించడం, మోకాళ్ళపై నిలబడడం, నల్లచీరలు ధరించడం, భారీ ప్రదర్శన నిర్వహించడం, ఆర్డీవో కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించడం, వంటావార్పు నిర్వహించడం తదితర వినూత్న నిరసనలు తెలుపుతున్నారు. వారి సమ్మెకు తెలుగుదేశం, సిపిఎం, జనసేన, కాంగ్రెస్ పార్టీలు, వివిద ఉద్యోగు,ఉపాధ్యాయ,ప్రజాసంఘాలు మద్దతిస్తున్నారు. కానీ రెండుదపాలు చర్చలు జరిపిన ప్రభుత్వం వారి న్యాయమన ప్రధాన కోర్కెలను ఆమోదించేందుకు ససేమిరా అంటూ మొక్కుబడిగా నామమాత్రపు డిమాండ్లు మూడింటిని ఆమోదిస్తామనడం, అందుకు యూనియన్ల నేతలు అంగీకరించకపోవడం జరిగింది. తాము అనాదిగా ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం విధులు నిర్వహిస్తూ సమాజానికి పేవలందిస్తున్నామని, తమ జీవనానికి తగినవిధంగా కనీసవేతనాలు చెల్లించాలని కోరుతూ ఈనాలుగున్నరేళ్ళుగా పలు ఆందోళనలు చేసినా పట్టించుకోనందున అనివార్యమై నిరవధికసమ్మెకు దిగారు. కానీ ముఖ్యమంత్రి వారిపట్ల మొండిగా వ్యవహరిస్తుండగా వారు కూడా జగమొండిగా సమ్మెను కొనసాగిస్తూ 8రోజులుగా విధులకు హాజరుకాకుండా అంగన్‌వాడీకేంద్రాలు మూతబడ్డాయి. వారి సమస్యలను పరిష్కరించకుండా ప్రత్యామ్నాయం అంటూ విఆర్వోలు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బందిద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను గునపాలతో పగులగొట్టించి కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఈచర్యలు ప్రజాస్వామ్యవిరుద్ధమంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు తమ కేంద్రాలను పగులగొట్టారని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదులు చేశారు. తమ ఉన్నతాధికారుల ఆదేశాలు తాము పాటిస్తున్నామంటూ విఆర్వోలు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బంది చెబుతున్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి అంగన్‌వాడీకేంద్ర తాళాలుపగులగొట్టే యత్నాన్ని సిపిఎంనేత, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, ఆప్రాంత మహిళలు అడ్డుకున్నారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఆయా ప్రాంత మహిళలు అడ్డుకున్నారు. అయినా మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు పలు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి కేంద్రాలను తెరిచి ఉంచారు. అయితే చిన్నారులు మాత్రం రాలేదని, గర్భిణీలు, బాలింతలు కూడా సేవలకోసం కేంద్రాలకు రాలేదని చెబుతున్నారు. మరి ఎన్నిరోజులు ప్రభుత్వం భీష్మించుకుంటుందో, అంగన్‌వాడీలు సమ్మెను ఎన్నిరోజులు కొనసాగించాల్సి ఉందో, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు ఎన్నిరోజులు కేంద్రాలను నిర్వహించగలరో, ఎప్పటికి అంగన్‌వాడీలపట్ల ప్రభుత్వం దిగివచ్చి కనికరిస్తుందో అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

# అంగన్వాడీల సమ్మెలో భాగంగా ఐసిడిఎస్ ఆఫీసు ముందు వంట వార్పు



**వింజమూరు మేజర్ న్యూస్** అంగన్వాడీల సమ్మెలో భాగంగా మంగళవారం ప్రాజెక్టు కార్యాలయం ఎదుట వంట వార్పు కార్యక్రమం నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారుఅంగన్వాడీలకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని తెలిపారు అలాగే, రిటైర్మెంట్ బెనిఫిట్ ను 5 లక్షల పెంచాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 12 నుండి జరుగుతున్న సమ్మెలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య మాట్లాడుతూ అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని గత ఎనిమిది రోజుల నుండి ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం దారుణం అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి అంగనవాడి ల యొక్క న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించలేదు. విధి లేని పరిస్థితుల్లో సమ్మెలోకి పోవాల్సి వచ్చిందన్నారు. సమ్మెను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా, సచివాలయ ఉద్యోగులను ఉసుగొల్పి సెంటర్ తాళాలు పగలగొట్టి కవ్వింపు చర్యలకు పాల్పడడం దుర్మార్గ చర్యగా పేర్కొన్నారు గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే జీతాలు పెంచుతామని, ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఈరోజు ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడం బాధాకరం. గతంలో ఇస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా రద్దు చేశారు. దీనివలన నవరత్నాలలో ఏ పథకం కూడా వర్తించడం లేదు. టి ఏ, డి ఏ బిల్లులు ఇవ్వకుండా, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గం. సచివాలయ ఉద్యోగుల ను అంగనవాడి ఉద్యోగులపై కి ఉసిగొల్పి వీరి మధ్య తగాదా పెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గపు చిర్రిగా తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఇదేవిధంగా కవ్వింపు చర్యలకు పాల్పడితే అంగన్వాడీల ఆందోళనను ఉధృతం చేస్తామని, వారి పోరాటానికి అన్ని ప్రజాసంఘాలను కూడగట్టి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎం. భాస్కర్ రెడ్డి, జి. కామాక్షయ్య, అంగనవాడి నాయకులు శారద, మమత, శ్రీదేవి, సీతాదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు వ్యయసాయ భూమి పట్టాలు పంపిణీ



**సైదాపురం మేజర్ న్యూస్:-**రాష్ట్రం ప్రభుత్వం బడుగు,బలహీన భూమి లేని నిరుపేద వర్గాలు,ప్రజల యొక్క కష్ట నష్టాలను దృష్టిలో ఉంచుకొని రైతాంగ,ప్రజల శ్రేయస్సు,ఆర్థిక వెసులుబాటు దృష్ట్యా అసైన్మెంట్ భూములను అమ్ముకొను హక్కులు కల్పించుటకు ప్రభుత్వం యాక్టు నెంబరు 35 ఆఫ్ 2023 ఆమోదించడమైన విషయం వీధితమే.అందులో భాగంగా మంగళవారం సైదాపురం మండల కేంద్రమైన తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం కు వెంకటగిరి నియోజకవర్గం సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి నాయకులు,అధికారులతో కలసి వ్యవసాయ భూమి పట్టాల పంపిణీ కార్యక్రమం ను నిర్వహించినారు.ఈ కార్యక్రమం లో సైదాపురం మండలం పరిధిలో నే గ్రామాలలో నే 550 ఎకరాలు భూమి ని 404 మంది రైతులకు వ్యవసాయ భూమి పట్టాలను పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గం సమన్వయ కర్త నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి మాట్లాడుతూ మనది రైతాంగ,ప్రజా రంజక ప్రభుత్వమన్నారు.10లక్షల కోట్లు విలువ జేసే భూమి ని 2900 మందికి 3000 ఎకరాలు భూమి కి పట్టాల పంపిణీ కి సంబందించి వీధివిధానాలు రూపొందిచినరాని అలాగే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను 99%పూర్తి చేసినారని వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు మీకు అండగా ఉంటుంది.కాబట్టి వైసీపీ ని మరోసారి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాధుల పై అవగాహన కార్యక్రమం



**రాపూరు మేజర్ న్యూస్:-**మండలం పరిధిలో నే జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వేపినాపీ నందు సోమవారం జిల్లా మెడికల్ ఆఫీసర్ యం. మోహన రావు ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నివారణ,తీసుకోవలసిన జాగ్రత్తలు అలాగే ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి ని హాన్సెన్స్ వ్యాధి లేదా హాన్సేనియాసిస్ అని కూడా పిలుస్తారు.కుష్టు వ్యాధి అనేది నెమ్మదిగా పెరుగుతున్న బ్యాక్టీరియా మైకోబాక్టీరియం లెప్రే లేదా మైకోబాక్టీరియం లెప్రోమాటోసిస్ వల్ల కలిగే దీర్ఘకాలిక అంటు వ్యాధి.ఈ బ్యాక్టీరియా నెమ్మదిగా పెరుగుతుంది.ఈ వ్యాధి లక్షణాలను చూపించడానికి దాదాపు 20 సంవత్సరాలు పట్టవచ్చు. కుష్టు వ్యాధి అంటువ్యాధి కాదు మరియు ప్రారంభ రోగ నిర్ధారణ,సంక్రమణను నయం చేయవచ్చు.ఈ కుష్టు వ్యాధి ఇతర వ్యక్తులకు సంక్రమించే అవకాశాలు తక్కువ.ఇది ప్రాథమికంగా పరిధీయ నాడీ వ్యవస్థ,చర్మం,కళ్ళు మరియు రెటిక్యులో-ఎండోథెలియల్ సిస్టమ్,ఎముకలు మరియు కీళ్ళు,శ్లేష్మ పొరలు,కళ్ళు,కండరాలు,వృషణాలు మరియు అడ్రినల్స్ వంటి ఇతర శరీర కణజాలాలను ప్రభావితం చేస్తుంది.అపోహలు నమ్మకుండా ఈ వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలి అని తొలి దశ లోనే గుర్తించి వ్యాది కి చికిత్స తీసుకోవడం వల్లన కుష్టు వ్యాధి నివారించుకోవచ్చు అలాగే వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందజేస్తుందన్నారు.రాపూరు మండలం మెడికల్ ఆఫీసర్ ప్రమీల రాజా కుమారి విద్యార్థుల ను ఉద్దేశించి ఎయిడ్స్ పై అవగాహన గూర్చి మాట్లాడుతూ హెచ్ఐవి వైరసు ఉన్న అందరికీ ఎయిడ్స్ ఉన్నట్లు కాదు.శరీరం లోపల హెచ్ఐవి వైరస్ ఉన్నా కూడా కొన్ని సంవత్సరాల పాటు ఆరోగ్యంగానే కనిపిస్తారు.వారికి ఎప్పుడయితే ఆరోగ్యం నశిస్తుందో అప్పుడు ఎయిడ్స్ వచ్చినట్లు పరిగణించడం జరుగుతుంది.ఒక వ్యక్తి శరీరంలో హెచ్ఐవి వైరసు ఉన్నట్లయితే అతనిని హెచ్ఐవి పాజిటివ్ అని సంభోదిస్తారు.ఎయిడ్స్ అనేది అక్రమ సంబంధాల ద్వారా ఎయిడ్స్ సంక్రమిస్తుందని ఎయిడ్స్ కి ఒక్కటే నివారణ మార్గం అని తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వేపినాపీ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి. కరుణాకర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది,హెల్త్ సూపర్ వైజర్ ఇంద్రమ్మ,ఏ.యన్.యం భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# విడవలూరు నేత్రదానం.



**విడవలూరు మేజర్ న్యూస్.**విడవలూరు పంచాయతీ పరిధిలోని జాన్ పేటకు చెందిన నావూరి కరుణాకర్ నేత్రాలను ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం దానం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కరుణాకర్ అనారోగ్య కారణంగా మృతి చెందడం జరిగిందని ఆయన చివరి కోరిక మేరకు ఆయన నేత్రాలను మన సేవా సంస్థ సహకారంతో నెల్లూరు మాడరన్ ఆసుపత్రి వారికి దానం చేశామని తెలిపారు. కరుణాకరన్ నేత్రాలను ఐ టెక్నీషియన్ నాగేశ్వరరావు,వేణు సేకరించినారు

## కొండ్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర వైస్సార్సీపీ బీసీ సెల్ కార్యదర్శి హరిబాబు యాదవ్



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్......** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డిఆశీస్సులతో రాష్ట్ర వైస్సార్సీపీ బీసీ సెల్ కార్యదర్శిగా నియమితులైన సీనియర్ నాయకులు సిహెచ్ హరిబాబు యాదవ్ మంగళవారం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డినికలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పదవి పొందిన సిహెచ్ హరిబాబు యాదవ్ ను విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అభినందించారు. అదేవిధంగా సిహెచ్ హరిబాబు యాదవ్ కు వైఎస్ఆర్సిపి నాయకులు మల్లు సుధాకర్ రెడ్డి, స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, ఏసు నాయుడు, వేలూరు శ్రీధర్ రెడ్డి, పాలకీర్తి రవికుమార్, పచ్చ రవి ముడియాల రామిరెడ్డి, సిహెచ్ సూరిబాబు, కొండేటి శివారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు. తనకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి సిహెచ్ హరిబాబు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు అదేవిదంగా తనపై నమ్మకం తో రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చినందుకు రెట్టింపు ఉత్సాహం తో పార్టీ కోసం పని చేస్తానని తనకు ఇంత మంచి గుర్తింపు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి హరిబాబు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు

## వింజమూరు నుండి నందవరం కూడలి వరకు డబల్ రోడ్డు మంజూరు చేయాలని వినతి

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి వయా గుండె మడకల,నల్లగొండ, మీదుగా నందవరం కూడలి వరకు డబల్ రోడ్డు మంజూరు చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎఫ్సిఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి కోరారు. నల్లగుండ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాముఖ్యత అక్కడికి విచ్చేస్తున్న భక్తుల దృష్ట్యా 28 కిలోమీటర్లు రోడ్డు ఏర్పాటు అయితే ఆలయ అభివృద్ధితో పాటు సమీపంలోని గ్రామాలు సరైన రహదారి మార్గం కలుగుతుందని అంకినపల్లి ఓబుల్ రెడ్డి నెల్లూరు జిల్లా పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికి రోడ్డు ఆవశ్యకత గురించి వివరించారు. వారు చొరవ తీసుకొని నితిన్ గడ్కారీ అపాయింట్మెంట్ ఇప్పించడంతో ఓబుల్ రెడ్డి ఢిల్లీలో నితిన్ గట్కారిని కలిసి రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ఆయన స్పందించి రోడ్డు మంజూరు చేయటం జరుగుతుందని హామీ ఇచ్చారని ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు

## హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్ టెక్నాలజీ కోర్సు పై అవగాహన



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్పేట మండలంలోని కావలి ఎడవల్లి జడ్పీ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులకు డిప్లమా ఇన్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్ అనే పాలిటెక్నిక్ కోర్సు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు హైస్కూల్లోని 9 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వెంకటగిరి లోని ఎస్ పి కే యం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కాలేజీకి సంబంధించిన ఓ ఎస్ డి ఎస్ గిరిధర్ రావు కోర్సు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కోర్సు చదివితే భవిష్యత్తులో ఎన్ని ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటాయో అనే విషయాన్ని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల సూపరిండెంట్ కె బాలసుబ్రమణ్యం డెవలప్మెంట్ ఆఫీసర్.కె మాధవి లత లెక్చరర్ ఈ ఐ నాగరాజన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## అంధకారంలో తంబుగారిపాలెం.

## ఐదు రోజులుగా విద్యుత్

## సరఫరా లేక అష్ట కష్టాలు.




**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలంలోని మేజర్ పంచాయితీ ఆరూరు మజరా తంబుగారిపాలెంలో ఐదు రోజులుగా విద్యుత్ సరఫరా అందక అంధకారంలో అష్టకష్టాలు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోయారు.ఇటీవల తుఫానుకు వరుసగా మూడు రోజులు విద్యుత్తు లేక ఇబ్బందులు ఎదుర్కొన్న తాము ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులకు గురి కావడంతో ఐదు రోజులుగా సరఫరా లేక నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. వర్షాలకు వీధుల్లోని కుంటల్లో నీరు నిల్వ చేరి,పేరుకుపోయిన చెత్తాచెదారాలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారడం, గ్రామం పరిసర ప్రాంతాల్లో వరి సాగు చేపట్టడంతో పగలు,రాత్రి తేడా లేకుండా దోమలు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు.ఇప్పటికే జ్వరాలతో సతమతమవుతున్న స్థానికులు దోమల కారణంగా అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.వృద్ధులు, పసిపిల్లలతో నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.మరోవైపు విద్యుత్ సరఫరా లేక తాగునీరు అందక కష్టాలు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడంలేదని,ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రమాదవశాత్తు పంట

## కాలువ కల్వర్టు కుంగింది..

## ఇరిగేషన్ అధికారులు డి ఈ.మధు..

## సెక్షన్ అధికారి. ఏ ఈ కృష్ణ..



**సంగం.మేజర్ న్యూస్.** పల్లిపాలెం రహదారి మార్గంలో పంట కాలుపై ఉన్న కల్వర్టు ప్రమాదవశాత్తు తుఫాన్ వరదలు కారణంగా కుంగింది.కల్వర్టు మధ్య భాగంలో పూర్తిగా కుంగి దెబ్బతింది.దీంతో వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా సాగుతున్నాయి.ఈ క్రమం లో కుంగిన కల్వర్టు ను ఇరిగేషన్ డి ఈ మధు, ఏ ఈ కృష్ణ పరిశీలించారు.కల్వర్టు వద్ద ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు చేపడతామని తెలిపారు.అదేవిధంగా వాహనదారులు ఈ కల్వర్టు పై రాకపోకలు సాగించవద్దని సూచించారు.

# కాపుల ఐక్యత గా ఉంటే ఏమైనా సాధించవచ్చు. కాపు నాయకులు



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మంగళవారం ఈనెల 17వ తేదీన ఆదివారం కార్తీక మాసం సందర్భంగా కాపుల ఆధ్వర్యంలో పెంకులు ఫ్యాక్టరీ గిరిజన కాలనీ సమీపంలో కార్తీక కాపు వనభోజనాలు నిర్వహించడం జరిగింది. అయితే కాపులు కావలి పట్టణంలో అత్యధికంగా పాల్గొనడం మాకు ఎంతో సంతోషాన్ని, నైతిక బలాన్ని ఇచ్చిందని డాక్టర్ ప్రభాకర్ నాయుడు తెలిపారు అలాగే కాపులు ఈ విధంగానే ఐక్యంగా ఉంటే ఏమైనా సాధించగలమని తెలిపారు. అలాగే దేవరకొండశ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్క కాపు నాయకులు హాజరైన ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దామిశెట్టి పూర్ణ చంద్ర నాయుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, శ్రీధర్, కాపు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితులకు నగదు సాయం.



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):** నాయుడుపేట మండల పరిధిలో మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో, ప్రభుత్వం అందించిన వరద నగదుసాయాన్ని పంపిణీ చేశారు. పట్టణపరిధిలో నర్సారెడ్డికండ్రిగ,మహాలక్ష్మినగర్,చంద్రబాబునాయుడుకాలనీ,సంజీవగాంధీకాలనీ లలో ప్రతికుటుంబానికి 2500 రూపాయల చొప్పున సాయాన్ని అధికారులు బాధితులకు అందజేశారు. మండలపరిధిలో మర్లపల్లి గ్రామంలో నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కామిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ వరద బాధితుల కష్టాలను స్వయంగా పరిశీలించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తక్షణమే ప్రజలకు అవసరమైన నిత్యవసర వస్తువులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆదేశించినట్టు తెలిపారు. నిత్యవసర సరుకుల ఉచిత పంపిణీ అనంతరం ఒక్కో కుటుంబానికి 2500 రూపాయల చొప్పున వరద బాధితులకు ప్రభుత్వ సాయం అందజేశామని తెలిపారు. ఈప్రభుత్వ సాయం పేదప్రజలకు ఊరటరిస్తుందన్నారు. ప్రజల సమస్యల పట్ల స్పందించే ముఖ్యమంత్రి దొరకటం రాష్ట్రప్రజల అదృష్టమన్నారు. స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదేశాలతో ప్రభుత్వ యంత్రాంగం వరద బాధితుల ఎంపికల విషయంలో పార్టీలకు అతీతంగా వ్యవహరించారని తెలిపారు. తుఫాన్ సమయంలో అన్ని విధాలుగా సేవలు అందించిన అన్ని ప్రభుత్వ రంగ ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో వీఆర్వో పద్మనాభరెడ్డి, తుమ్మూరు సచివాలయ ఉద్యోగులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.



**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీహర్ష.**

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మంగళవారం విద్యార్థుల సమస్యల ను వెంటనే పరిష్కరించాలని ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీ హర్ష తెలిపారు. మాట్లాడుతూ, కావలి పట్టణ మహాసభలు మంగళవారంతో ముగిశాయిఅనితెలిపారు. కావలి పట్టణంలో ఏ విద్యార్థికి సమస్య వచ్చినా మొదటగా స్పందించే సంగం ఎస్.ఎఫ్.ఐ ఏ అన్నారు. పట్టణంలో ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల లేకపోవడం అత్యంత సిగ్గుచేటని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టళ్ల పూర్తిస్థాయిలో ఎక్కడ మౌలిక సదుపాయాలు అందే పరిస్థితి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేయడాన్ని ఆపాలి అని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటంచేసి ఈ సమస్యలు పరిష్కరించేందుకు పోరాటాలు చేస్తామని తెలిపారు. అనంతరంకావలి పట్టణ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.పట్టణ నూతన అధ్యక్షనిగావై.ఉదయ్ , పి.మవీన్ సహాయకార్యదర్శులు గా, వి.అభి, పి వర్షిత్, పి లోకేష్ ఉపాధ్యక్షులు గా వి.రానా ,పి జయంత్ కుమార్ ఎన్నిక అయ్యారు

# అష్ఫాఖుల్లా, రామ్ ప్రసాద్ బిస్మిల్ ఆశయ సాధనకు కృషి..



**గూడూరు రూరల్.మేజర్ న్యూస్.** స్వాతంత్ర్య సమరయోధులు అష్ఫాఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ ల 96వ వర్ధంతి వేడుకలను గూడూరు పట్టణంలోని షాదీమంజిల్ లో మంగళవారం ఇన్సాఫ్ సమితి, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు షేక్. కాలేషా, మగ్దూమ్, ఎండీ. అన్వర్ బాష, మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాడి తమ ప్రాణాలను తృణప్రాయంగా దేశంకోసం త్యాగం చేసిన ఘనత అష్ఫాఖుల్లా ఖాన్, రామ్ ప్రసాద్ బిస్మిల్ కే దక్కిందన్నారు. యువత వారి ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. రైతు సంఘం నాయకులు సీవీఆర్. కుమార్, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా అష్ఫాఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ నిలిచారన్నారు. యువత మతోన్మాద రాజకీయ నాయకులకు చమరగీతం పాడాలన్నారు. రానున్న ఎన్నికలలో లౌకిక పార్టీల పక్షాన నిలబడి పోరాడాలన్నారు. రామ్ ప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్ లకు అదే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ మైనారిటీ నాయకులు షేక్. కాలేషా, ఎండీ. మగ్ధూమ్ మొహిద్దీన్, ఇన్సాఫ్ సమితి గౌరవాధ్యక్షులు ఎండీ. అన్వర్ బాష, రైతు సంఘం నాయకులు సీవీఆర్. కుమార్, డివిజన్ నాయకులు మహబూబ్ అలీ, పీపుల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఛైర్మన్ మీజూరు మల్లికార్జున్ రావు, సెక్రటరీ శానాటి సుధీర్, సంధాని భాయ్, ఇన్సాఫ్ ఎన్ఆర్ఐ సెక్రటరీ షేక్ ఇలియాజ్, యస్థాని, యూసుఫ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలు 786 రఫీని వ్యతిరేకించలేదు.

**సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండించిన ముస్లిం సోదరులు.**

**ముస్లింలు ఏ పార్టీకి సంబంధించిన వారు కాదు.**

**రాబోవు 2024లో వైసిపి ప్రభుత్వానికి ఎక్కువ శాతం ముస్లింలు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకుంటారు.**

**దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు 4% రిజర్వేషన్ కల్పించిన నాయకుడి కుటుంబానికి రుణపడి ఉంటారు.**

**మసీదులలో జమాతులతో ఏ పార్టీకి కలిసికట్టుగా పనిచేయడం జరదు . రాజకీయం ఎవరి వ్యక్తిగత అభిప్రాయం వారిదే.**

**తేల్చి చెప్పిన ముస్లిం మత పెద్దలు. హాజీ రహమతుల్లా.**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** నాయుడుపేటలోని జామియా మసీదు వద్దగల షాదీ మంజీల్లో ముస్లిం మైనారిటీ మత పెద్దలు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ సోమవారం కొన్ని సోషల్ మీడియాలో 786 రఫీ అనే వైసిపి నాయకుడు ముస్లింలను అడ్డుపెట్టుకొని లబ్ధి పొందుతున్నాడని ముస్లింలు రఫీకి వ్యతిరేకమని వచ్చినటువంటి తప్పుడు సమాచారాన్ని ఖండిస్తూ వారు మాట్లాడారు. ముస్లింలు మసీదులలో జమాతులుగా ఏ పార్టీకి మద్దతు పలకరని అది చరిత్రలో లేదని ఇక ముందు కూడా అలా జరగదని వారు వివరించారు. కొంతమంది వ్యక్తులు 786 రఫీ పై తప్పుడు ప్రచారాలు చేస్తూ మా ముస్లింలకు మనోభావాలు దెబ్బ తినే విధంగా సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాయించడం కరెక్ట్ కాదని వారు ఖండించారు. ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త కురాన్ తెలిపిన విధంగా ప్రపంచంలోని ప్రతి వ్యక్తిని సోదరులతో చూడడమే కాకుండా దేశం ప్రపంచం చల్లగా ఉండే విధంగా ప్రార్థించే గొప్ప మనసున్న వ్యక్తులని వారు వివరించారు. అనంతరం హాజీ రహమతుల్లా సాహెబ్ మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు నాయుడుపేట మున్సిపల్ పరిధిలోని ప్రతి మసీదుకు 50వేల రూపాయలు చొప్పున నగదు ఇవ్వటమే కాకుండా ఫీజర్ బాక్సులు అందజేసి ముస్లింలకు ఎక్కడ ఏ ఆపద జరిగిన తన సొంత నిధులతో ఆదుకుంటున్న మనసున్న వ్యక్తి అని ఆయన తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రలో ముస్లిం సోదరులు కలిసి ఈద్గా కావాలని అడగడం జరిగిందని మన ప్రభుత్వం వస్తే తప్పకుండా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారే కానీ అమలు చేయలేదని ఆయన తెలిపారు. ఎన్నిసార్లు నాయకులు అధికారులు చుట్టూ తిరిగిన సమయం వ్యర్థమేనని ఆయన తెలిపారు. మా 786 రఫీ ద్వారానే ఈద్గా మీ సాధించుకోవడం .అలాగే పెద్ద దర్గా మా ముస్లింలకు సంబంధించిన దర్గా విషయంలో ఏ నాయకుడు సహాయం చేయలేదని ఆయన తెలియజేశారు. మా ముస్లింలకు అండ ఆధారం నాయకుడు 786 రఫీ అని ఆయన స్పష్టం చేశారు. అనంతరం తిరుపతి జిల్లా వక్ఫోర్డ్ డైరెక్టర్ మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో వైసిపి పార్టీకి బీజం వేసిన వ్యక్తి మా నాయకుడు రఫీ అని కుల మతాలకు సంబంధం లేకుండా మంగపతి నాయుడు నగర్ వద్ద వినాయకుని గుడి తన సొంత నిధులతో కట్టించిన వ్యక్తి. అలాగే మాలయాకోటలో అమ్మవారి టెంపుల్ ను కట్టించిన వ్యక్తి. అగ్రహార పేటలో అమ్మవారి గుడికి సహాయం చేసిన వ్యక్తి. హిందూ స్మశాన వాటికకు ఎంపీ నిధుల ద్వారా ఐదు లక్షల రూపాయలు. క్రిస్టియన్స్ బర్రెల గ్రౌండ్ కి ఎంపీ నిధుల ద్వారా ఐదు లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్. ముస్లింల స్మశాన వాటికకు ఎంపీ నిధుల ద్వారా ఐదు లక్షల రూపాయలు. ఏర్పాటు చేసిన మా నాయకుడును విమర్శించే స్థాయి ఏ ఒక్కడికి లేదని ఆయన తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా ప్రతి కాలనీలో కరోనా కష్టకాలంలో తన సంపాదనలో కొంత నగదును పేద బడుగు బలహీన వర్గాల కోసం స్వయంగా దానం చేసిన వ్యక్తి 786 రఫీ అని అది ప్రజలందరికీ తెలుసని ఆయన తెలియజేశారు. పేదలు నివసించే ప్రాంతాలకు మా నాయకుడు 786 రఫీ వెళితే చేతులెత్తి దండం పెడతారు. దేవుడిలా భావిస్తారు. మీలాగా ఎన్నికల సమయంలో గాడిదకి కధర్ చొక్కా తొడిగినట్టు కెమెరా ముందరకి మా నాయకుడు రాడని. అనునిత్యం ప్రజల కోసం తపించే వ్యక్తికి మీకు ఏమైనా సంబంధం ఉందా అని ఆయన ప్రశ్నించారు. 786 రఫీ ని దగ్గర ఉంచుకుంటే 20వేల ఓట్లు మీ జోబిలో ఉన్నట్లేనని ఆయన జోష్యం పలికాడు . మీ సొంత ఇంటి వద్ద మీ వీధిలో మీ ఇంట్లో నీవు చెప్పిన వారికి మీ కుటుంబ సభ్యులు ఓటు వేస్తారా అని ఆయన ప్రశ్నించారు. ముస్లింలు ఎవరికి వ్యతిరేకం కాదని కలుపుకుపోయి అభివృద్ధి పథంలో నాయకులు ముందుకు సాగాలే తప్ప వ్యక్తిగత దోషంలతో మనోభావాలు దెబ్బ తినే విధంగా ప్రవర్తించవద్దని ఆయన తెలియజేశారు.

# బాలసుదాకర్ అధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు.





**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలో రెడ్ క్రాస్ ఎమ్.ఎస్.అర్. స్పాస్టిక్ సెంటర్ నందు కాంగ్రెస్ రాష్ట్ర సభ్యులు తలారి బాలసుదాకర్ అధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం మానసిక వికలాంగ విద్యార్థులకు అన్న ప్రసాద వితరణ చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా తలారి బాలసుదాకర్ మాట్లాడుతూ ఈరోజు నేను మీ మధ్య ఉన్నానంటే ప్రభువు దయ వల్లే అని తెలిపారు. అదేవిధంగా ఈ పిల్లలను చూస్తే చాలా బాధగా ఉంది, ఈ పిల్లలకు ఒక్క పూట భోజనం పెట్టడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ మీ పుట్టిన రోజు, పెళ్ళి రోజు సందర్భంగా వేడుకలకు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తుంటారు, వాటిని పక్కన పెట్టీ ఈ పిల్లలకు ఒక్కపూట భోజనం పెట్టి వారికి ఆకలి తీర్చి నట్లయితే, ఆ తృప్తి, సంతోషం దీనిలో ఉండదని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర అగ్రికల్చర్ మాజీ డైరెక్టర్ కనక ట్ల రఘురాం, ముదిరాజ్, దద్దొలు రమణయ్య గౌడ్, నలుబొలు బలరామయ్య నాయుడు, వేలూరు రంగారావు, గాలి రఘురామయ్య నాయుడు, గుర్రం సురేంద్ర బాబు, పాబో లు సత్యం, నున్నా సుబ్రహ్మణ్యం, అరిగేలా సాయిరాం, తదితరుల పాల్గొన్నారు.

## 21న క్రిస్మస్ మహోత్సవం-2023

## - ప్రత్యేక ఆహ్వానితులుగా బ్రదర్ శ్యామ్ కిషోర్

## కన్వీనర్ బర్నబాస్



**కల్చరల్ ,మేజర్ న్యూస్** ఈనెల 21వ తేదీన నగరంలోని వి ఆర్ సి మైదానంలో క్రిస్మస్ మహోత్సవం-2023 ను నిర్వహిస్తున్నట్లు ఐక్య సింహపురి క్రిస్మస్ మహోత్సవ కన్వీనర్ బర్నబాస్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వి ఆర్ సి మైదానంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11 ఏళు ్గా ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఈ వేడుకను చేపడుతున్నామన్నారు. 21 తేదీ సాయంత్రం 6 గంటలకు ఈ మహోత్సవం ప్రారంభమవుతుందని వివరించారు. క్యాండిల్ లైటింగ్ సర్వీస్ ఈ ఏడాది నిలుస్తుంది అన్నారు. అలాగే క్రిస్మస్ తాత గ్రౌండ్లో తిరుగుతూ క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పడం కూడా ప్రత్యేక తేనని తెలిపారు. ఈ మహోత్సవానికి అందరూ హాజరై దేవుని ఆశీస్సులు పొందాలని బర్నబాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జోసఫ్, సురేంద్ర, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నుడా చైర్మన్ గా ముక్కాల ద్వారకానాథ్

## - తిరిగి కొనసాగింపు



**నెల్లూరు ,మేజర్ న్యూస్** నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ( నుడా) చైర్మన్గా ముక్కాల ద్వారకానాథ్ ను తిరిగి కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జీవో జారీ చేసింది. అయితే ఆయన పదవీకాలం ఆగస్టు 22 కి పూర్తయింది. దీంతో కొత్తవారికి అవకాశం కల్పిస్తారు అన్న ఊహగానాలు జోరందుకున్నాయి. ఈ నేపథ్యంలో తిరిగి ముక్కాల ద్వారకనాథ్ పదవీకాలం పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 48 మందికి పదవి కాలం పొడిగించింది. ముక్కాల ద్వారకానాథ్ ను నుడా చైర్మన్గా తిరిగి కొనసాగించడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికీ అభినందనలు

## తెలిపిన ఎంపీ ఆదాల



**నెల్లూరు,మేజర్న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించారు. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీయం ఏ రేవంత్ రెడ్డికి పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు .